# సమాధి

★

రచన: "శ్రీ రాజ"

ఆరోజు శుక్రవారం ఉదయం 5½-6 గంటలవువుంది. ఇంకా రాత్రి చీకటిపోలేదు. పగటి వెలుతురురాలేదు. ప్రకృతంతా హోలీ పండుగ నాటి మల్లే కుంకుమరంగులో వర్ణించనలవికాని సౌందర్యంతో మెరిసిపోతుంది. నాకవితాదృక్కు ఎదురుగా ఒక ఇంట్లోనుండి వస్తున్న ఒక్క కుర్రవానిపై పడింది. వయస్సు 15-16 సం॥రాలుండ వచ్చు. అతని చేతిలో ఏదో చిన్న సంచి ఉంది. ఎటూ చూడకుండా ముందుకు సాగిపోతున్నాడు. అతని ప్రకృతి వర్ణించడం కష్టంగా ఉంది. కాని అతని ప్రవర్తన వల్ల కాస్తగా అతని నైజం కనిపెట్టగలుగుతున్నాను. అడుగులు తూచితూచి వేస్తున్నాడు. ముఖం ఒకే ఆశయం అన్నట్టు వేరొక దిక్కు చూట్టం లేదు. ఏదో ఆలోచించుకుంటూ పోతున్నట్టుగా ఉంది. ఎలాగైనా అలా కానిచో అంత గంభీరంరాదు అనుకుంటున్నాను మనసులో.

ఇంతకీ నేదిందతా వర్ణించడానికి, అతన్ని బాగుగా నిశిత పరీక్ష చేయటానికి కారణాలున్నాయి. అవేంటంటే రోడ్డుమీద మేంతప్ప అట్టే ఎవరూ నడవకపోవటం. రెండు నన్ను హత్తుకున్న వస్తువుపై నా కవితాదృక్కు పడే స్వభావం కాస్తగా నాలో ఉండటం. ఈ రెండు గుణాలు ఉండటం చేతనే నతన్ని బాగా అబ్జర్వ్ చేస్తున్నాను.

ఇద్దరం నడుస్తున్నాం అతను ముందుగా నేను వెనగ్గా అన్నతేడాతో. పోయిపోయి అతడు ఒకానొక ఆశ్చర్యం కలిగించే చోట ఆగాడు. ఆ ప్రదేశమేంటంటే ముస్లిముల సమాధి. అచ్చట ఆగి ఆకుర్రవాడు అతనిచేతిలోని సంచిని నోట కరచుకొని, ఆ సమాధి కటకటాలగేటుపై నుండి ఎక్కి అవతల వైపు దూకాడు. నాకంచేతో ఆతృత, ఆవేశం అవశ్యం అన్నట్టు ఎక్కువయినాయి. అంత ఆతృతలోనూ నాకు కనబడ్డవికూడా నాకు తగ్గవే అనుకొని నవ్వుకొంటూ నేను నెమ్మదిగా ఆ కుర్రవాడికి కనబడకుండా ఆ కటకటాల్లోంచి లోపలికి అతన్ని చూస్తున్నాను. అంతకంతకూ నేను చూసే ప్రతీదీ కలా నిజమా అనిపింపజేస్తుంది. చేసింది మంచిపనైనా ఎవ్వరూ చెయ్యలేనిది, ఎప్పుడూ విని ఉండనిది అయితే ఇలాగే అనిపిస్తుంది అనుకున్నాను.

అక్కడ ఆ కుర్రాడు శుభ్రంగా తుడిచి దానిపై కొన్ని మల్లెలు, గులాబిలు ఉంచి, నమస్కరించి కొంతసేపు ఏదేదో నోటిలో అనుకొని వెనుతిరిగాడు, నేను కొంచెం దూరం జరిగి నిలబడ్డాను. అలానిలబడి ఎన్నో ఆలోచిస్తున్నాను. కాని ఒక్క ఆలోచనా పూర్ణమైనది కాదు. అన్నీ అసంపూర్ణమైనవే. ముఖ్యంగా నన్ను కలవరపెట్టినవి ఆ కుర్రాడు గోడఎక్కి వెళ్ళడం, ఆ సమాధికి నమస్కారం చేయడం, అదిముస్లిమూల సమాధి. అతడు చేసిన ప్రణామము, ఆచరించిన కొన్నివిధులు హైందవ సంస్కృతివి. ఇలా ఆలోచించుకుంటూ అక్కడ నిలబడ్డాను. ఆ కుర్రాడు గోడ ఎక్కి మళ్ళా గేటు గుండా దిగకుండా, గోడపైనుండే గెంతాడు. కాని గోడక్రిందకు పడిజారిపోయాడు. ఆజారటం జారటం రోడ్డుమీద పోతున్న ఒక లారీక్రిందకు జారిపోయాడు. అంతే ఇంక నేను చూడలేకపోయాను. కళ్ళు గట్టిగా మూసుకున్నాను. మళ్ళా తెరిచాను అలా కళ్ళు మూసి

## కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్ షీట్లు ప్రద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారినుంచి, తమ మంచి లాభము పొందుటకు ధరకాస్తులు కోరబడుచున్నాము.

—: వివరములకు : —

**J. P. M. TEXTILES,**

P. B. No. 60 : : BHAVANI - 638 301.


తెరిచేలోగా అంతవరకూ సంచారంలేని రోడ్డంతా అక్కడేగుమికూడింది అప్పటికప్పుడే. ఆపరిస్థితి నేను వర్ణించలేక పోతున్నాను. ఒక ప్రక్కనుండి ఆ కుర్రవాడి అరుపులు, ఇంకొక ప్రక్క కాళ్ళనుండి వస్తున్న రక్తస్రవంతి, వేరొకప్రక్కనుండి వచ్చేపోయే జనంగోల మరొకప్రక్క నుండి ఆప్రక్క, ఈప్రక్క రోడ్డుమీద ఆగిపోయిన వాహనాల అలికిడి. మనస్సంతా వికలమయిపోయింది. బుర్ర పిచ్చెక్కిపోయింది. ఒకరకమైన అవ్యక్తమైన విచారకర కవళికలతో నా అవతారం నిండిపోయింది.

కాస్త తేరుకోని దురదృష్టవంతుడైన ఆ అబ్బాయి దగ్గరికెళ్ళి చూసాను. కొంతసేపు అలా చూసిన తరువాత నేను ఒకటి కనిపెట్టాను. ఆకుర్రాడెందుకలా జారిపోయాడో అని. ఆ అబ్బాయి క్రింద కొన్ని అరటితొక్కలు ఉన్నాయి. అప్పుడు అంతా అర్థంచేసుకున్నాను, అప్పుడు అనుకున్నాను విధంటే ఏంటో విధ వ్రాతలన బడేవేంటో. హా తరువాత ఆ కుర్రవాణ్ణి ఆ లారీవాడు ఆస్పటలుకు తీసుకువెళ్ళాడు.

అంతా అయిపోయిం తరువాత నేనింటికివెళ్ళిపోయాను. ఆవేళరాత్రి నాకు నిద్రపట్టలేదు. మరునాడు హాస్పటలుకు వెళ్ళి చూద్దామనుకున్నాను కాని కుదరలేదు. ఆ మరునాడు వెళ్ళాను. ఎవరో ఒకరిద్దరు అతని ప్రక్కన ఉన్నారు. కొంతసేపుండి వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత నేను అతగాడితో ఆవేళ నేను అతన్ని పరీక్ష చెయ్యటం దగ్గర్నుంచి అన్నీ చెప్పుకు వచ్చాను నీకదేంటి...అన్నట్టు.

అన్నట్టు ఆ కుర్రాణ్ణి ఆవేళ హాస్పటలులో వేసిన తరువాత వాళ్ళు ఇంటి దగ్గర ఈవిషయం చెప్పింది నేనే.

అప్పుడు ఆకుర్రవాడు కన్నీరు కారుస్తూ కాస్తకాస్త నొప్పిని తట్టుకుంటూ, మధ్యమధ్య భాధను తట్టూకోలేక అమ్మా, అమ్మా అని బాధపడుతూ అతనిలా చెప్పాడు.

చెప్పేముందు నన్ను పేరడిగాడు అతనిపేరు అనిల్ అని చెప్పి.

సుకుమార్ అని చెప్పాను. అప్పుడిలా మొదలు పెట్టాడు.

సుకుమార్ గారూ నే నిప్పుడు ఎలా ఉంటున్నానో నాకే తెలీదు. నాకథ చాలా విచార

ఎల్లప్పుడూ...
ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.

Emerld
TRADE MARK
— BANIANS —
EMERLD KNITTING COMPANY
26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

కరమైనది. నా తల్లితండ్రులు (వెక్కి వెక్కి ఏడుస్తూ) చాలారోజుల క్రిందటే చనిపోయారు. వారు పోయిన తరువాత మా నాన్నగారి స్నేహితుడి కూతురు సూఫియా అనే ఒక ముస్లిము యువతి నన్ను ఆదరించింది. ఆమెను నేను "అక్క" అని పిలిచేవాణ్ణి. మా అక్కతో నేను అటు మసీదుకు, ఇటు హిందూదేవాలయాలకూ కూడ వెళ్ళేవాణ్ణి. ఆమె ఉపాధ్యాయవృత్తిచేస్తూ నన్ను పోషిస్తూ ఉండేది. కాని... కాని...ఇప్పుడు...ఆవిడ కూడా లేదు. మా సూఫియా అక్క నన్ను ఎంతో బాగాచూసేది. నేనంటే అక్కకెంతిష్టమో ఆవిడకు మల్లెలు, గులాబీలు అంటే చాల ఇష్టము. రోజూ బజారుకు వెళ్ళి పువ్వులుతీసుకెళ్ళి పెట్టుకోమని ఇస్తే నన్నెంత ముద్దులాడేదో. ఆవిడ...అవిడ... అటువంటి దేవత ఒక రోజు చనిపోయింది. అప్పటినుండి ప్రతి శుక్రవారమూ సూఫియా అక్కసమాధివద్ద మల్లెలూ, గులాబీలు వేసి వస్తాను. ఆరోజు...ఆరోజు చచ్చిపోయేముందు ఎన్నెన్ని చెప్పిందో ఆ రోజేకాదు అసలు ప్రతి రోజూకూడా మా అక్క నాకు ఎన్నెన్ని చెప్పేదో.

"మరి ఆ అక్క ఎలాచనిపోయింది? అంటు ప్రశ్నార్థకంగా అడిగాడు సుకుమార్. ఆ మహాతల్లి నీకేకాదు నాకుకూడా అక్కే అన్నట్టుగా.

ఏమో...ఏమీ తేలీదు. మా అక్క నాకు ఎప్పుడూ ఏమీ చెప్పలేదు, అటువంటివి మా డాక్టరు తాతయ్య మాత్రం బాగవని జబ్బు అక్కకివచ్చేసి, అక్కను తీసుకుపోయిందని



కౌముదీ పిక్చర్స్‌వారి
వర్ణచిత్రం
"రామబాణం"లో
శోభన్ బాబు, జయప్రద,
జమున.

ఆమె చనిపోయింతరవాత ఒక సారన్నాడు.

సుకుమార్ ఆ విషయాలు చెబుతున్నంత సేపు అతనిలో మధురమైనటువంటి బాధ, సుమధురమైనటువంటి గాధ కనపడని రీతిలో గోచరిస్తూ వ్యక్తమౌతూనే ఉన్నాయి. ఆ తరువాత గంభీరంగా కొంతసేపుండి మరల అనిల్ మొదలెట్టాడు.

మా సూఫియా అక్క ప్రతిరోజు మబ్బుల్నీ, చంద్రుణ్ణీ చూపించి రకరకాలుగా నాకు కథ లల్లి చెప్పేది. చంద్రుడంటే మానవుడట. మబ్బులంటే కష్టాలట. ఆ కష్టాలనే మబ్బులెప్పుడూ చంద్రుడనే ఈ మానవుణ్ణి ఆటంక పరుస్తూ ఆ మానవుడికి అభివృద్ధి నిరోధకాలుగా అనిపిస్తాయట. అటువంటప్పుడు ఆ మబ్బుల్లో చిక్కుకుపోకుండా ఆ చంద్రుడిలాగా మానవుడు కూడా అనంతమైన విశ్వములో అనంతమైన ఆకాశముండగా, చంద్రుణ్ణి చిన్న చిన్న మబ్బులేం చేయలేవన్నట్టు గ్రహించాలి అనేది.

మళ్ళా కష్టమైన పనులు చెయ్యొద్దని చెప్పేది. ఒకవేళ చేయడానికి ప్రయత్నిస్తే ఇంక దాన్ని వదలొద్దు అనేది

(సశేషం)

WECO

మోటార్లు - పంపులు
మరియు
మోనోబ్లాక్‌లు

IS No. 325
ISI

- చక్కని పరుగు.
- చిరకాల మన్నిక.
- ఖరుచ్చు తక్కువ.

మా తయారింపులు

- 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
- సింగిల్ ఫేస్ మోటారులు.
- సెంట్రిఫ్యూగల్ పంపులు.
- డొమెస్టిక్ పంపులు.
- మోనోబ్లాక్ సెట్స్.



: తయారించువారు :

Phone Office : 87-206 Resi : 32510 Grams : "TERMINALS"

వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాల పెట్టె నెం. 1623] కోయంబత్తూరు - 641 004.

స్టాకిస్టులు :— శ్రీ వరదరాజా ఎజెన్సీస్, 4-5-168, మహాకాళి స్ట్రీట్, సికింద్రాబాద్ - 500 003.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600001.